DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, డిసెంబర్ 09, 2025

# భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- సర్పంచ్‌గా పూనెం కృష్ణ దొరను గెలిపించండి
- బీఆర్ఎస్ పదేళ్లలో భద్రాచలంకు చేసింది శూన్యం
- ప్రజల సంక్షేమం, అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ సీనియర్ నేత బాలసాని లక్ష్మీనారాయణ
- నాపై వ్యక్తిగత విమర్శలు తగవు-ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు
- అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌కు మద్దతు

2 లో





# చీకటిని చీల్చి ప్రకాశాన్ని ప్రసాదించిన చరిత్ర మాది

- వీధి దీపాలకు నూనె అందించి వెలుతురుని ఇచ్చింది మా తాత గోపాలరావు
- మనసపల్లి ఐటీడీఏ వెనుక కాలనీలు ఏర్పాటు చేసింది మా నాన్న చక్రధర్ రావు
- సిబిఐ డైరెక్టర్ గా చేసి రాజకీయాల్లోకి వచ్చి మంత్రి అయి ప్రజాసేవ చేసింది మా పేదన్నన్న
- నీతి నిజాయితీ తో పరిపాలన అందించిన కుటుంబం మాది
- గోదావరి ముంపు నుండి వాగులకు అడ్డంగా కట్టలు కట్టింది మా పెదనాన్న విజయరామారావు
- ఏటూర్ నాగారం గ్రామ పంచాయతీ లో అవినీతి లేని పరిపాలన అందించడమే మా లక్ష్యం
- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ రావు
- ప్రజా సేవలో ఉన్నది ప్రజల కోసమే
- కాకుల మర్రి చక్రధర్ రావు మాజీ సర్పంచ్ కాకులమర్రి లక్ష్మణ బాబు తండ్రి

12 లో

ప్రజసేవలో ఉన్నది ప్రజలకోసమే అని కాకులమర్రి చక్రధర్ రావు సోమవారం కాకులమర్రి శ్రీలత తమ కోడలు గెలుపు కోరుతు చేసిన ప్రచారంలో బాగంగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ వీది దీపాల కాలంలోనే వీది దీపాలకు నూనె అందించి చీకటిని చీల్చి ప్రకాశాన్ని ప్రసాదించిన చరిత్ర గల కుటుంబం కాకులమర్రి కుటుంబం అని గుర్తు చేసారు ఆయన సర్పంచ్ గా చేసిన సమయంలో చేసిన అభివృద్ధి ని గుర్తుచేశారు తన కొడుకు కూడా కాకులమర్రి లక్ష్మణ బాబు కూడా ప్రజలకోసం పాటు పడే వ్యక్తి అని అన్నారు ఈ ప్రచారం లో ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు

ఏటూరునాగారం క్రైం,డిసెంబర్8,(డిడి9 వార్త)



# ఏటూరునాగారం సర్పంచ్ పోరులో కాంగ్రెస్ దూకుడు

- గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏటూరు నాగారంలో అభివృద్ధి ఏమయ్యింది
- పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 41 ఇళ్లు మాత్రమే ఇచ్చింది
- ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి సీతక్క చొరవతో ములుగు నియోజకవర్గానికి 5000 ఇండ్లు తీసుకొచ్చాం
- ఏటూరునాగారం గ్రామపంచాయతీకి 200 ఇళ్లు మంజూరు చేశాం
- ఏప్రిల్ నెలలో మిగిలిన అర్హులందరికీ ఇండ్లు అందిస్తాం
- అభివృద్ధి కావాలంటే కత్తెర గుర్తుకే ఓటేయండి
- వాన వచ్చిన వరద వచ్చిన అందుబాటులో ఉండే నాయకులు శ్రీలత దేవేందర్
- కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలి
- సీతక్క కోడలు కుంజా కుసుమాంజలి సూర్య

2 లో

మండల పరిధిలోని చింతలపాడు, భూటారం గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తింది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కోడలు కుంజా కుసుమాంజలి సూర్య ప్రజలతో మమేకమయ్యారు. ఏటూరు నాగారం మేజర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన శ్రీమతి గుడ్ల శ్రీలత-దేవేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కుసుమాంజలి సూర్య మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి సీతక్క చొరవతో ములుగు నియోజకవర్గానికి 5000 ఇండ్లు తీసుకొచ్చి, మన ఏటూరునాగారం గ్రామపంచాయతీకి 200 ఇళ్లు మంజూరు చేశాం. ఏప్రిల్ నెలలో మిగిలిన అర్హులందరికీ ఇండ్లు అందిస్తాం అని హామీ ఇచ్చారు.

ఏటూరునాగారం, (డిడి9 వార్త)



# గులాబీమయంగా సాగిన భారీ ప్రదర్శన, ర్యాలీ

- మానే గెలుపు కోరుతూ కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- పర్సు గుర్తు చూపిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించిన మానె రామకృష్ణ
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్, సీపీఎం, జీడీపీ కార్యకర్తలు, ప్రజలు
- రాజకీయాలకు అతీతంగా మానెను గెలిపించుకోవాలి
- కార్నార్ మీట్‌లో కూటమి నాయకుల వెల్లడి

10 లో

